క్లుప్తంగా

ఇందిరాగాంధీకి ఘన నివాళి



సిరికొండ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు బాకారం రవి, ఎర్రన్న, సంతోష్, మల్లేష్, రాజేశ్వర్‌గౌడ్, సామేల్, శివాజీ, నర్సారెడ్డి, నర్సింగ్, రమేష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



సిరికొండ: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో విద్యుత్ స్తంభాన్ని పిచ్చిమొక్కలు, తీగలు చుట్టేశాయి. దీంతో విద్యుత్ ప్రసారంలో అంతరాయం నెలకొని, ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రమాదాలు సంభవించకముందే అధికారులు స్పందించి కరెంట్ వైర్ల చుట్టూ అల్లుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



ధర్పల్లి: మండల కేంద్రంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, నాయకులు రాజ్‌పాల్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, నాజీర్ మహమ్మద్, మల్లికార్జున్, ఆర్మూర్ బాలరాజు పాల్గొన్నారు.

దివ్యాంగులను విస్మరించిన పార్టీలు



నిజామాబాద్‌నాగారం: అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించాయని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, అడివయ్య పేర్కొన్నారు. నగరంలో మంగళవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 43 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. రాజకీయ పార్టీలన్నీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలను సవరించి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. బసవరాజు పాటిల్, రమేష్‌బాబు, రాములు, నజీర్, సాయిలు, లక్ష్మి, పాండు, బిజ్జన్న, శ్రీనివాస్, గంగారం సావిత్రి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ సిటీ: నగరంలోని నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో సోమవారం రాత్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది రావులపల్లి జగదీశ్వర్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా విజయ్ కుమార్(రాజు), ప్రధాన కార్యదర్శిగా కమల్ ఇనాని, సహాయ కార్యదర్శిగా సూరజ్ అగర్వాల్, కోశాధికారిగా హితేన్ భీమని, కార్యవర్గ సభ్యులుగా నరసింహారెడ్డి, గోపాల్ సోనీ, పద్మనాభరెడ్డి, రాజీవ్ దువ్వ, దేవిదాస్, శ్రీనివాసరావు, దర్శన్‌సింగ్, హరిప్రసాద్, డాక్టర్ కొలయ్య, విశాల్, రామ్‌రెడ్డి, ధర్మేంద్ర గాంధీ, పృథ్వీరాజ్‌గౌడ్, వినోద్‌కుమార్, శివప్రసాద్, మధుసూదన్, రాజేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కుమార్‌శర్మ, శ్యామ్ అగర్వాల్, హరిప్రసాద్, మాజీ అధ్యక్షుడు మోటూరి దయానంద్, భక్తవాత్సల్యం, వెంకట నర్సాగౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎడపల్లి: పోచారం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఇస్తారి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు.

దళితుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో మాల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం



నగరంలో ప్రచారం చేస్తున్న గణేశ్‌గుప్తా



మాల కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలో మాల కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని జనార్దన్ గార్డెన్స్‌లో మంగళవారం మాల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పాల్గొని, మాట్లాడారు. సంక్షేమం పథకాలు అమలు కావాలన్నా, నగరం మరింత అభివృద్ధి చెందలన్నా కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, శేఖర్, సాధు సాయివర్ధన్, రాజేంద్ర ప్రసాద్, చంద్రకళ, రాజు, పురుషోత్తం, జైపాల్, మోహన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కార్యకర్తల సమావేశం..

నగరంలోని వైస్రాయ్ గార్డెన్‌లో మంగళవారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం బూత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పాల్గొని, మాట్లాడారు. నగరంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బూత్ కార్యకర్తలదేనన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేర్చాలన్నారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సూదం రవిచందర్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్పరాజు, మురళి పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం..

నగరంలోని కోటగల్లీ, ధోబిగల్లీ, చంద్రనగర్, రోటరీ నగర్, వివేకానంద కాలనీలలో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిర్ప సువర్ణ, నాయకులు కంచర్ల సంతోష్, గాండ్ల లింగం, పుప్పాల రవి, అజయ్, నర్సింగ్, అగ్గు సంతోష్, అనిల్ రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

నగరంలోని దుబ్బ ఆర్య వైశ్య సంఘం సభ్యులు, మహిళా నాయకులు, 50వ డివిజన్‌కి చెందిన 100మంది బీజేపీ నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.



బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు హత్య రాజకీయాలకు మద్దతు ఇవ్వకూడదన్నారు. నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే.. మరింత అభివృద్ధి



ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



ధర్పల్లిలో పూజలు చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

- ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చేందుకు కృషి
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): తనను మూడోసారి కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తే పెద్ద పోస్టు (మంత్రి పదవి) వస్తుందని, దీంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జీ కన్వెన్షన్‌లో మంగళవారం నియోజకవర్గం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. రూరల్ నియోజకవర్గంలో గంగపుత్రులు లేని గ్రామాల్లో ముదిరాజ్‌లు మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ముదిరాజ్ కులస్తులకు బీసీ డీ నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన పోలీస్ కిష్టయ్యకు ఘనంగా నివాళులర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎంపీటీసీ అంకల గంగాధర్, ఆయన సతీమణి సరిత తన పింఛను డబ్బులు రూ.5వేలు బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ కోసం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్‌గౌడ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు లల్లు ముదిరాజ్ మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకోవాలని కోరారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, శివకుమార్, సంజీవ్‌కుమార్, మొచ్చ శ్రీనివాస్, సంతోష్, రుద్రబోయిన శ్రీనివాస్, మొచ్చె గోపాల్ పాల్గొన్నారు.

ఎంబీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం..

డిచ్‌పల్లిలోని ఎస్‌ఎల్‌జీ గార్డెన్స్‌లో ఎంబీసీ (అత్యంత వెనకబడిన కులాలు) కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో నలభై ఐదేళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న ఏకైక బీసీ నాయకుడినైన తనను అణిచివేయాలని కొందరు నాయకులు అనేక అడ్డంకులు సృష్టించారని, అయినా బీసీ లీడర్‌గా కొనసాగుతున్నానని పేర్కొన్నారు. అనంతరం ఎంబీసీ కులాల నాయకులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను సత్కరించారు. చాకలి సాయిలు, శంకర్, దర్శనం దేవేందర్, బాలన్న, చంద్రకాంత్, హన్మంత్‌రావు, వినయ్, కిషన్, వెంకటేష్, రాజు, సదాశివ్ పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా తీర్మానం..

రాబోయే ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు ప్రకటిస్తూ డిచ్‌పల్లి మండల భవన నిర్మాణరంగ కార్మికులు, మేస్త్రీలు తెలిపారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు నల్లవెల్లి సాయిలు, భవన నిర్మాణరంగ మేస్త్రీలు శ్రీనివాస్, మల్లికార్జున్, కొండల్‌రావు, మురళి, మాల్యాద్రి, గోపి, సాయి, నారాయణ, గోపి పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు..

ధర్పల్లి: మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని. రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎంపీపీ నల్లసారిక, నాయకులు హనుమంతురెడ్డి, రాజ్‌పాల్, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడి సరికాదు

ఖలీల్‌వాడి: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపై దాడి చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలన్నారు. దాడి అనంతరం ఎంపీ స్థాయి వ్యక్తికి ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు లేవంటే ప్రమాదాలు జరిగినప్పుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని పాలకులను ప్రశ్నిస్తున్నామన్నారు. నాయకులు రఘురాం, రాధా కుమార్, అమర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

జీవాలకు పీపీఆర్ టీకాలు



సిరికొండ: మండల కేంద్రంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేసినట్లు పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. కార్యాక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, మమత జీవాల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం





నగరంలోని బీజేపీ కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నేతలు.. సిరికొండలో..

సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకుడు పేరాల చంద్రశేఖర్ మాట్లాడుతూ..పటేల్ సేవలను కొనియాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, ప్రధానకార్యదర్శులు న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, నాయకులు పంచరెడ్డి లింగం, బుస్సాపూర్ శంకర్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిజామాబాద్ సిటీ: నగరంలోని శబ్ద తరంగిణి సంస్థ కార్యాలయంలో సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. బంధన్ బ్యాంక్ మేనేజర్ బసా ప్రవీణ్‌కుమార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సేర్ల దయానంద్, కవి, రచయిత పోత్నూరి లక్ష్మన్, హరీష్‌గౌడ్, గాంధారి రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నగరంలోని శబ్దతరంగిణి కార్యాలయంలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యాపకులు దేవన్న, సునీత, సతీష్ కుమార్ రవిరాజ్, సుమలత పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఎల్లమ్మకు బోనాలు ఊరేగించి నైవేద్యాలు సమర్పించారు. ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, సందీప్‌గౌడ్, గౌడ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని అందరూ ఆశీర్వదించాలి



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: రాబోయే ఎన్నికల్లో బీజేపీని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి, గెలిపించాలని అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఎంకె గార్డెన్‌లో మంగళవారం గుమస్తా, దడువాయి, హమాలీ, చాట, ముల్లె, యూనియన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ధన్‌పాల్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కార్మికులు, కర్షకుల ఆశీర్వాదమే తనకు శ్రీరామ రక్ష అని, కార్మిక సంఘాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే వచ్చే నాయకులను నమ్మొద్దని సూచించారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు చాలామందికి సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. లాభిషెట్టి శ్రీనివాస్, కరిపె సత్యం, శ్రీనివాస్‌గౌడ్, సాయిలు, బాలు, సాయిలు, కరిపె గణేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం..

నగరంలోని 16వ డివిజన్‌లో కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్ ఆధ్వర్యంలో ధన్‌పాల్ ఇంటింటికీ బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలు పంచుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్లు, నాయకులు స్రవంతిరెడ్డి, లక్ష్మీనారాయణ, రాజు, భీమన్న, శ్రీనివాస్, రాంప్రసాద్, మెట్టు విజయ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, శంకర్, కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు





భూపతిరెడ్డితో గుండారం కాంగ్రెస్ నేతలు.. భూపతిరెడ్డికి విరాళం అందజేస్తున్న జక్రాన్‌పల్లి యువకులు

నిజామాబాద్‌రూరల్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం గుండారం కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ నేతలు కమీషన్ల కోసం పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారనుందన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఇందల్వాయి: కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి మంగళవారం ఇందల్వాయి మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా పలు గ్రామాలకు చెందిన నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు నవీన్ గౌడ్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

ధరావతు సొమ్ము అందజేత

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/జక్రాన్‌పల్లి: మోపాల్ మండలంలోని బాడ్సి గ్రామానికి చెందిన ఎస్సీ కులసంఘ సభ్యులు మంగళవారం కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డికి ధరావతు సొమ్ము రూ.10వేలను అందజేశారు. అలాగే సిరికొండ యువజన కాంగ్రెస్ సభ్యులు రూ.10వేల నగదును అందించారు. జక్రాన్‌పల్లి యువకులు రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, బాడ్సి ఉపసర్పంచి రవి, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు జగదీశ్ రెడ్డి, కేశ్‌పల్లి గంగారెడ్డి, లింగం, వినోద్, సాయిచరణ్, నియామత్ అలీ, రైమత్ అలీ, నరేష్, అక్బర్ పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందన



డిచ్‌పల్లి: జాతీయస్థాయి మహిళల సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని ధర్మారం(బి) గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థిని సరయు ఎంపికైంది. దీంతో మంగళవారం విద్యార్థినిని ప్రిన్సిపాల్ సంగీత, సిబ్బంది నీరజారెడ్డి, జోత్స్న అభినందించారు. హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి మహిళల సాఫ్ట్‌బాల్ పోటీల్లో సరయు ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,535	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30,10.30

స్క్రీన్-2 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30
లియో(తెలుగు)-1.25,7.30,10.35

స్క్రీన్-3 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 తేజస్(హిందీ)-12.45
లియో(తెలుగు)-3.25,10.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50

స్క్రీన్-2 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35
తేజస్(హిందీ)-4.40,7.20,10.00

స్క్రీన్-3 లింగోచ్చా(తెలుగు)-12.40
భగవంత్ కేసరి(తెలుగు)-3.40
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05
దీమహి(తెలుగు)-10.10

స్క్రీన్-4 ఒక్కడే-1(తెలుగు)-1.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55
ఓట్(తెలుగు)-7.20
భగవంత్ కేసరి(తెలుగు)-10.20

దేవి టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)

నటరాజ్ మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ లియో(తెలుగు)